GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 16-9-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# యునాని వైద్యశాల ఉంది.. వైద్యుడే లేడు!

- ఏడాదిగా డాక్టర్ కరువు.. గుండాల ప్రజలకు వైద్యం దూరం!
- డాక్టర్‌ను డిప్యూటేషన్‌పై పంపారు.. ప్రజలను గాలికొదిలేశారు!
- గుండాల యునాని వైద్యశాలలో ఏడాదిగా ఇదే పరిస్థితి
- యునాని వైద్యం ఎక్కడ సార్..? డాక్టర్ లేక విలవిల..
- కలెక్టర్ స్పందించాలని గుండాల ప్రజల డిమాండ్
- యునాని వైద్యశాల ఉంది.. వైద్యుడే లేడు!
- ఏడాదిగా డాక్టర్ లేక ప్రజలకు వైద్యం దూరం
- డిప్యూటేషన్‌పై పంపారు.. తిరిగి నియమించడం మరిచారా?
- గుండాల యునాని వైద్యశాలపై అధికారుల నిర్లక్ష్యం




- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.
- ప్రజా ప్రతినిధుల ఫోన్ కే స్పందించరా..?ఎంఈఓ తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి
- రికార్డుల నిర్వహణపై మండిపాటు ఎంఈఓ, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆకస్మితంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- ఎంఈఓ తీరు పై, డిప్యూటేషన్లు లేకుండా చూడాలి.
- జడ్పీ సీఈవోకీ ఫోన్ ద్వారా తెలిపిన ఎమ్మెల్యే

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన శాఖలో నిర్లక్ష్య వైఖరికి తావులేదని,అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం,జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయం,పాఠశాల నిర్వహణ,సిబ్బంది,ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలపై అక్కడ ఉన్న ఎంఈఓ కార్యాలయ సిబ్బందిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశంని అడిగి వివరాలు తెలుసుకున్నారు.




# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఎంఈఓ కార్యాలయం హాజరు రికార్డులు సక్రమంగా నిర్వహించక పోవడం పై ఆయన మండిపడ్డారు. ఇదే విషయం పై ఎమ్మెల్యే ఎంఈఓను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందించకపోవడంపై ఎమ్మెల్యే తీవ్ర



మిగతా 2లో




# తుక్కుగూడలో నకిలీ డాక్టర్ల రాజ్యం

- ప్రజల ప్రాణాలతో చెలగాటం..! అక్రమ సంపాదనికై....డాక్టర్ల అవతారం ఎత్తిన కేటుగాళ్లు...!
- చదివింది గోరంత....చేసే వైద్యం కొండంత..!
- తుక్కుగూడలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నకిలీ హాస్పిటల్స్
- అర్హత లేదు,అనుమతి లేదు, అయినా రోగులకు ఇంజెక్షన్, గ్లూకోజ్ లు పెట్టడం....!
- బి ఎ ఎం ఎస్,తో అల్లోపతి మాయ....సెలైన్ బాటిల్స్ తో ప్రాణాల బేరం..!
- చిన్నపిల్లలు, పెద్దవాళ్లకు,ఎవరికైనా..వైద్యం చేస్తాం....వైద్యం వికటిస్తే.. చేతులెత్తేస్తం..!
- నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్...
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.

2లో

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై జడ్పీ సీఈవో, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. నవాబుపేట్ మండలంలో ఎంఈఓ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించకుండా,బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలలు, కార్యాలయాల్లోనే విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు.ఎంఈఓ ప్రజాప్రతినిధులకే ఫోన్‌లో స్పందించని పరిస్థితి ఉంటే..విద్యార్థులు, ఉపాధ్యాయుల గోడు ఎవరికి చెప్పుకోవాలి..అంటూ ఎమ్మెల్యే ఎంఈఓ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యాశాఖలో అధికారులు బాధ్యతలను విస్మరించడం, ప్రజలకు అందుబాటులో లేకపోవడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మండలం అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు బల్వంత్ రెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ శేఖర్,సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ప్రభాకర్, మాణిక్యం,తదితరులు ఉన్నారు. ఉన్న ఒక్క టీచర్ వస్తేనే చదువు..లేకపోతే సెలవేనా..? ఏకంగా పాఠశాలకే తాళం వేసిన పరిస్థితి మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో నెలకొంది.ఉపాధ్యాయులు సెలవు పెడితే కనీసం



ప్రత్యామ్నాయ బోధనా ఏర్పాట్లు కూడా చేయకపోవడంపై నవాబ్ పేట్ ఎంఈఓ తీరు పై తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై స్థానిక సర్పంచ్ గొల్ల శేఖర్, గ్రామస్తులు నవాబ్ పేట్ ఎంఈఓ అబ్దుల్ రహమాన్ కి ఫోన్ చేసిన స్పందించలేదని వరన్నారు.టీచర్ రాకపోవడం ఒక సమస్య అయితే.. సమస్యను చెప్పేందుకు ఫోన్ చేసినా ఎంఈఓ స్పందించకపోవడం మరో సమస్యగా మారిందని వారు మండిపడుతున్నారు.పాఠశాలకు సమయానికి చేరుకున్న విద్యార్థులు ఎంతసేపు ఎదురుచూసినా బడి తలుపులు తీయకపోవడం,టీచర్ విధులకు రాకపోవడంతో పాఠశాలకు తాళం వేసి ఉండటంతో.. చేసేదేమీ లేక విద్యార్థులు బయటే నిరీక్షించి చివరకు ఇంటిబాట పట్టారు.ఒక్క టీచర్ సెలవుతోనే విద్యార్థుల చదువుకు సెలవు ప్రకటించే పరిస్థితి ఉంటే.. విద్యాశాఖ పర్యవేక్షణ ఏం చేస్తున్నట్లు? అని వారు ప్రశ్నిస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యాశాఖలో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా సంబంధిత అధికారులపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు,గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# తుక్కుగూడలో నకిలీ డాక్టర్ల రాజ్యం

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో నకిలీ వైద్యుల ఆగడాలు హద్దు మీరుతున్నాయి. అనుమతులు లేకుండా, అర్హతలు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి.




**డాక్టర్ పట్టా ఒకరిది .... వైద్యంచేసేది మరొకరు...!**

కొన్ని హాస్పిటల్స్ లో (ఎం బి బి ఎస్)డాక్టర్ సర్టిఫికెట్ ను కేవలం అనుమతుల కోసం అద్దెకు తెచ్చుకుని, ఆ డాక్టర్ అక్కడ లేకుండానే హాస్పిటల్స్ నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల బి ఎ ఎం ఎస్,బి యు ఎం ఎస్,,ఆర్ ఎం పి, పి ఎం పి,వంటి అర్హతలు ఉన్న వ్యక్తులు తమ పరిధి దాటి అల్లోపతి వైద్యం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం (బి ఎ ఎం ఎస్) చదివిన వారు ఆయుర్వేద వైద్యం మాత్రమే చేయాలి.చిన్నారుల ప్రాణాలతో చెలగాటం..!

ఇక్కడ జరుగుతున్న అత్యంత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే.. నెల వయసున్న చిన్న పిల్లల నుండి 70 ఏళ్ల వృద్ధుల వరకు అందరికీ ఒకే తరహా వైద్యం చేస్తున్నారు. పిల్లలకు ప్రత్యేకంగా (చిల్డ్రన్ స్పెషలిస్ట్ )ఉండాలి, మందుల డోసు విషయంలో ఎంతో జాగ్రత్త అవసరం. కానీ ఎలాంటి స్పెషలిస్ట్ డిగ్రీ లేకుండా అధిక డోసు యాంటీబయాటిక్స్, ఇంజెక్షన్లు, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నామమాత్రానికే నిబంధనలు తుంగలో...**

బోర్డులపై బి ఏ ఎం ఎస్, బి యు ఎం ఎస్,, ఏ ఎమ్, ఎండి(ఏ ఎమ్) అనే డిగ్రీలు రాసి, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు, ఎక్స్రేలు, ఈసీజీలు,లు అందుబాటులో ఉన్నాయని ప్రకటనలు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి క్లినిక్ కు డి ఎం ఎచ్ ఓ నుండి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ రిజిస్ట్రేషన్ మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్, బయో మెడికల్, సర్టిఫికెట్లు తప్పనిసరి. కానీ చాలా క్లినిక్స్ లో ఇవేవీ లేవని స్థానికుల ఆరోపణ.

**నకిలీ డాక్టర్లపై ప్రజల డిమాండ్:**

రంగారెడ్డి జిల్లా అధికారులు వెంటనే మహేశ్వరం మండలంలోని అన్ని ప్రైవేట్ క్లినిక్స్ లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, ముఖ్యంగా చిన్న పిల్లలకు వైద్యం చేస్తున్న క్లినిక్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమతి లేని హాస్పిటల్స్ ను సీజ్ చేయాలని ప్రజలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**జిల్లా వైద్యాధికారి హెచ్చరిక:**

దీనిపై రంగారెడ్డి డి ఎం హెచ్ ఓ స్పందిస్తూ..చదివిన చదువుకు సంబంధించిన వైద్యం మాత్రమే చేయాలి. ఆయుర్వేద డాక్టర్లు ఇంగ్లీష్ మందులు రాయడం చట్టరీత్యా నేరం. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సంబంధిత డాక్టర్ లేకుండా ఆయన సర్టిఫికెట్ పెట్టుకుని హాస్పిటల్ నడిపితే, ఆ సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్ లైసెన్స్ క్యాన్సిల్ చేయడంతో పాటు హాస్పిటల్ ను సీజ్ చేస్తాం అని హెచ్చరించారు. హాస్పటల్ కు వెళ్ళ వాళ్ళు డాక్టర్ల అర్హతలు తెలుసుకొని వైద్యం కోసం వెళ్లాలని ప్రజలకు సూచించారు.




## పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

**గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పోషణ మాసం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ అలివేలు ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చిన్నారులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, పప్పుదినుసులు తదితర పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "ఆరోగ్యవంతమైన పిల్లలు -- సంతోషకరమైన సమాజం.. పోషిత పిల్లలు -- బలమైన భారతదేశం" అనే సందేశంతో పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు పోషకాలు కలిగిన సమతుల్య ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వనజ, కౌన్సిలర్ షాహిద్, సయ్యద్ ముజ్జు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు...

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జీ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం రోజు మదీనా గూడలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగాయి. మంచి మనసున్న వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి, శాలువాలు కప్పి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కష్టాల్లో అందుకుంటూ, పేద పిల్లల చదువులకు, వైద్య సేవల కోసం ఆర్థిక సహాయం చేస్తూ ఎందరినో ఆదుకున్న చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి వ్యక్తులకు భగవంతుడి ఆశిష్యులు ఉండాలని ఆకాంక్షించారు.



# సూరారం ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు బెల్ట్‌ల పంపిణీ

**- సర్పంచ్ మేకల శంకరమ్మ చేతుల మీదుగా చిన్నారులకు బెల్ట్‌లు అందజేత**

**- చిన్నారుల క్రమశిక్షణ, పాఠశాలపై ఆసక్తికి ప్రోత్సాహం**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు బెల్ట్‌లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్ట్‌లను అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేస్తూ వారిని ప్రోత్సహించడం ద్వారా పాఠశాలపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. చిన్నారులు క్రమశిక్షణతో పాఠశాలకు హాజరవుతూ, చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులకు బెల్ట్‌లు అందడంతో చిన్నారులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు అవసరమైన సహకారం అందించడం పట్ల పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు నాగుల అశోక్, సంధ్య, సోని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడక ప్రతాప్, అంగన్వాడీ టీచర్ బండం అంజలి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరాలిచ్చే దేవుడికి విషతుల్య రసాయనాలేనా?

**మట్టి గణపతులను మరిచి.. ప్రకృతిని విషతుల్యం చేయడం ఎక్కడి ఆచారం?**

**సనాతన శిల్పకళాకారులను కాపాడుకుందాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం**

**భాజపా ఎండోన్మెంట్ సెల్ రంగారెడ్డి జిల్లా జాయింట్ కన్వీనర్ నరేష్ కుమార్**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ప్రతిమలను విషతుల్యమైన రసాయనాలు, సిరామిక్ రంగులతో తయారు చేసి ప్రకృతిని కలుషితం చేయడం ఎక్కడి ఆచారమని భాజపా ఎండోన్మెంట్ సెల్ రంగారెడ్డి జిల్లా జాయింట్ కన్వీనర్ నరేష్ కుమార్ ప్రశ్నించారు. వరాలిచ్చే గణనాథుడిని స్వచ్ఛమైన మట్టితో తయారు చేసుకోవడం మన సనాతన సంప్రదాయమని, ఆ సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా శ్రేష్ఠమైన మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా రసాయనిక రంగులు, ఇతర విషతుల్య పదార్థాలతో గణపతి ప్రతిమలను తయారు చేయడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. మనకు దేవుడు పూజించడానికి ఇచ్చిన పండుగను ప్రకృతికి హాని కలిగించే విధంగా నిర్వహించడం సరికాదన్నారు.

**అంతరించిపోతున్న మట్టి గణపతి కళ**

శంకర్‌పల్లిలో ఒకప్పుడు అవసలి యాదగిరి స్వచ్ఛమైన పుట్టమట్టి, నది వండ్రు మట్టితో గణపతి ప్రతిమలను ఎంతో నైపుణ్యంతో తయారు చేసేవారని నరేష్ కుమార్ గుర్తు చేశారు. లాభాపేక్ష లేకుండా కేవలం తయారీ ఖర్చును మాత్రమే తీసుకొని భక్తులకు ప్రతిమలను అందించేవారని తెలిపారు.

యాదగిరి మరణంతో ఆయనతో పాటు ఒక సంప్రదాయ శిల్పకళ కూడా కనుమరుగవడం బాధాకరమన్నారు. ఇలాంటి కళాకారులను గుర్తించి ప్రోత్సహించకపోతే భవిష్యత్ తరాలకు మన సనాతన శిల్పకళను అందించే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.

**కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం**

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న సంప్రదాయ శిల్పకారులను గుర్తించి వారికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహకాలు, ఆర్థిక సహాయం అందించాలని నరేష్ కుమార్ కోరారు.

మట్టి గణపతి --- పర్యావరణానికి రక్షణ..

మట్టి గణపతి --- సనాతన సంప్రదాయానికి ప్రతీక..

మట్టి గణపతి --- శిల్పకారుల జీవితాలకు అండ..

అందుకే ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వైభవ్, నర్సింహారెడ్డి, మధు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయక ప్రతిమలను స్వీకరించిన భక్తులు సేవా ఫౌండేషన్ సేవలను, భాజపా ఎండోన్మెంట్ సెల్ ధార్మిక కార్యక్రమాల ఆశయాలను అభినందించారు.

# ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వెల్దండ మండలం నగరగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మాణమవుతున్న ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్ యాదవ్ రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తూ ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో దేవాలయ నిర్మాణం పూర్తయి భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్. లాలు నాయక్, వస్య నాయక్, సబావత్ నాను, చందర్, బిక్కు, శంకర్, గోపాల్, నరేష్, శ్రీనివాస్, పాండు, లోకిలాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ పోరాట చరిత్రను భావితరాలకు అందించాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భావితరాలకు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి నిర్వహించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం నిజాం నవాబు నిరంకుశ పాలనలోనే కొనసాగిందన్నారు. దేశ్‌ముఖ్‌లు, భూస్వాముల దోపిడీ, వెట్టి చాకిరీ, బానిసత్వం, మహిళలపై అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేశారని తెలిపారు. దొడ్డి కొమురయ్య, బద్దం ఎల్లారెడ్డి, మోహిన్ మోహినుద్దీన్, చంద్ర రాజేశ్వరరావు తదితరుల నాయకత్వంలో చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి వీరనారులతో పాటు వేలాది మంది కమ్యూనిస్టులు, రైతులు, కార్మికులు పోరాటంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో సుమారు 4,500 మంది ప్రాణత్యాగం చేశారని తెలిపారు. భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం.. సమానత్వం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సుమారు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత ఉందని ఫయాజ్ పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రజా పోరాటాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒకటని అన్నారు.చారిత్రక వాస్తవాలను పక్కనపెట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని ఫయాజ్ విమర్శించారు. కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం మత రాజకీయాలను తెరపైకి తీసుకురావడం సరికాదన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైన చారిత్రక నేపథ్యాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి నిర్వహించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి యువతకు అందించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు పులిజాల పరశురాములు, గడ్డం శ్రీనివాసులు, ప్రేమ్‌కుమార్, సంతోష్, మండల నాయకులు దేశం సైదులు, అమీర్, శివ, మహేష్, పరశురాం గౌడ్, వెంకటయ్య, నాగరాజు, అంజినాయక్, బాలయ్య, బాలు పాల్గొన్నారు.



## ప్రజల ఇబ్బందులు గుర్తించి.. సొంత నిధులతో ఎల్ఈడీ లైట్లు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గం నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్. సుభాష్‌నగర్ 8వ వార్డులోని పలు వీధుల్లో ఎల్ఈడీ లైట్లు లేక రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన కౌన్సిలర్.. వెంటనే స్పందించి తన సొంత నిధులు రూ. 60వేలు వెచ్చించి కాలనీలోని విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడీ లైట్లు బిగించారు. రాత్రి సమయాల్లో వీధులు చీకటిగా ఉండటంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ స్వయంగా ఖర్చు భరించి ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలిత గణేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అందుబాటులో ఉండటమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వీధుల్లో లైటింగ్ సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులతో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్న కౌన్సిలర్ లలిత గణేష్ యాదవ్‌ను స్థానికులు అభినందించారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆమె సేవలను పలువురు ప్రశంసించారు.

## మైసిగండి మైసమ్మ తలనీలాలకు భారీ డిమాండ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మైసిగండి మైసమ్మ దేవత శివాలయ రామాలయ దేవస్థానంలో అమ్మవారి తలనీలాలు సేకరించే హక్కులకు నిర్వహించిన బహిరంగ వేలంలో భారీ ధర పలికింది. మంగళవారం ఉదయం 10 గంటలకు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో మొత్తం ఆరుగురు పాల్గొన్నారు. జడ్చర్లకు చెందిన వజ్రగిరి రామయ్య అత్యధికంగా రూ.2,56,000 ధరను కోట్ చేసి తలనీలాలు సేకరించే హక్కులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా ఇన్‌స్పెక్టర్ సీహెచ్. ప్రణీత్, ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి శిరోళీ, ఈఓ మఠం వీరేశం, ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బంది పి.కృష్ణ (సీనియర్), బి.చంద్రయ్య (సీనియర్), జి.రాములు, ఎస్.శ్రీనివాసులు (జూనియర్), ఏ.పత్యానాయక్ (ఆర్పి) తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్:** భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ప్రచారం చేస్తున్నారని, చరిత్రను వక్రీకరిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ విమర్శించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో మతోన్మాదుల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి పిలుపు నిచ్చారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని తిరందాసు గోపి గ్రంథాలయంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం "తెలంగాణ విలీనం, వాస్తవాలు – వక్రీకరణలు " అనే అంశంపై " సెమినార్ " రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాడారని తెలిపారు. పార్లమెంటరీ స్థాయిలో కూడా నిరంతరం పేద ప్రజల సమస్యల పైన, కార్మికుల సమస్యలపైన తమ వాణి బిని వినిపించారని లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం కూడా బలమైన గొంతుకగా నిలిచారని తెలిపారు. దేశంలో మతోన్మాద విభజన రాజకీయాలను తెచ్చేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపించింది కమ్యూనిస్టులేనని, వెట్టి చాకిరీ, దోపిడీ, పీడన, హత్యలు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి, గడీలను కూల్చి దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్రను ప్రజల నుంచి దాచలేరని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ--ముస్లింల మధ్య ఘర్షణగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనని అన్నారు. నిజాం నిరంకుశ పాలనతో పాటు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాన్ని మతపరమైన కోణంలోకి నెట్టడం ద్వారా బీజేపీ--ఆర్ఎస్ఎస్ ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ప్రయోజనాలు

**- పలిమేలలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌పై అవగాహన**

**- రైతులకు కిట్ల పంపిణీ చేసిన అధికారులు**


**క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామపంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు, సంప్రదాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మహాదేవపూర్ డివిజన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో రైతులు పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ముఖ్యంగా బీజామృతం, జీవామృతం తయారీ విధానాలతో పాటు పంటల సాగులో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి ఆధారిత సాగు వైపు రైతులు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో మరింత అవగాహన పెంచేందుకు వ్యవసాయ శాఖ తరఫున చేపడుతున్న కార్యక్రమాల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా




పలిమెల సర్పంచ్ జువ్వజీ పుష్పలత రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ సూచించిన పద్ధతులను రైతులు ఆచరించి సాగులో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ. సంపత్, వ్యవసాయ విస్తరణ అధికారి జి. శరత్, రైతులు ఆదినారాయణ, రవి, కృష్ణ, సడవలి, సమ్మయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో యువకుడి ఆత్మహత్య....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో ఓ యువకుడు భవనం పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం ప్రాంతానికి చెందిన కలమట యశ్వంత్ (23), కలమట రమేష్ కుమారుడు. గత సెప్టెంబర్ 2 నుంచి అయ్యప్ప సొసైటీలోని అవాసా కో-లివింగ్‌లో గది నంబర్ 206లో నివాసం ఉంటున్నాడు. జనవరి 2026 నుంచి డెలాయిట్ సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం.మంగళవారం ఉదయం యశ్వంత్ అస్వస్థతకు గురికావడంతో వైరల్ జ్వరం తదితర సమస్యలు ఉన్నాయా అనే నిర్ధారణ కోసం డాక్టర్ సీకి రక్త నమూనాలు ఇచ్చినట్లు తెలిసింది. అనంతరం సుమారు మధ్యాహ్నం 3:08 గంటల సమయంలో



భవనం టెర్రస్ నుంచి దూకినట్లు సమాచారం. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

# అక్రమ నిర్మాణాలను తొలగించండి..!

- ఉప తహాసిల్దార్ కు గ్రామస్తుల ఫిర్యాదు.

**కేశంపేట,క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకొని, అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఉప తహసిల్దార్ గీత కు గ్రామస్తులు, గ్రామ పాలకవర్గం మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో సర్వేనెంబర్ 216 లో ఐదు ఎకరాల 15 గుంటల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ నిర్మాణాల్లో కొన్నింటిని షాపులుగా అద్దెకిచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారని గ్రామస్తులు గ్రామ పాలకవర్గం ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించింది కాకుండా మద్యం, మాంసం దుకాణాలను ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారని పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతుందని విద్యార్థుల భద్రత, భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణకు గురి చేసిన వారిపై సంబంధిత అధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు.

**ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలి..**

సర్వే నంబర్ 216లోని ప్రభుత్వ భూమిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేసి, హద్దులను నిర్ధారించాలని



గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. అక్రమ నిర్మాణాలు ఉన్నట్లయితే వాటిని తొలగించి, భూమికి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రభుత్వ భూమిని గ్రామ పంచాయతీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పాలకవర్గం గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు మెంబర్స్ పోగుల నరసింహులు,నరేష్,ప్రేమలత,సంతోష,గ్రామస్తులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి,గుత్తి శేఖర్,పెద్దపల్లి నరసింహారెడ్డి,సుధాకర్ రెడ్డి, సుజీవరెడ్డి,శంభుల శేఖర్,సుమన్ రెడ్డి,కందన శివయ్య,నాగిళ్ల యాదయ్య, అంతారం ఆంజనేయులు, నాగిళ్ల చందు, నర్సింలు, యాదయ్య,చంద్రయ్య, అంజి, మల్లయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడల.. గణపయ్యకు ఘనమైన పూజలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి..తొలి రోజు గణనాథుడు విశేష పూజలు అందుకున్నాడు.మండల కేంద్రంలో పలు దేవాలయాల తోపాటు వివిధ సంఘాలు,యూత్ ఆధ్వర్యములో పెద్ద ఎత్తున్న మండపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు..శ్రీ శివరామ ఆలయములో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని పూజలు నిర్వహించారు..వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..చవితి వేడుకలకు గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు..మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న,మాజీ ఆలయ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి,గార్లపాటి శ్రీను,సింగం కృష్ణయ్య,పల్లెర్ల శ్రీకాంత్, అయితగొని నరసింహ, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,తంగెళ్ళ బిక్షం,,పందుల భాస్కర్,శ్రీను,ఆరేళ్ళ సైదులు,పందుల లక్ష్మణ్,అర్చకులు శ్రీకాంత్,ప్రణీత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**శాంతియుత వాతావరణంలో నిమజ్జనం పూర్తి చేయాలి: మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సుర సముద్రం వద్ద గణేష్ నిమజ్జనానికి చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సంతోష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ముక్కాల వెంకటయ్య, నాగిళ్ల జగన్, అనుష శ్రీశైలం, ఎర్రవోలు మహేష్, ధోలీ మల్యా నాయక్, పార్టీ నాయకులు సురేష్ నాయక్, ధోని కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్ నిషేధం..

**ఎత్తం సర్పంచ్, ఉప సర్పంచ్ సస్పెన్షన్**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జిల్లాలో నిబంధనల ఉల్లంఘన, అధికార దుర్వినియోగం, ప్రభుత్వ నిధుల వినియోగంలో అవకతవకలకు సంబంధించి పలువురు ప్రజాప్రతినిధులపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొల్లాపూర్, పెంట్లవెల్లి, బిజినపల్లి మండలాల పరిధిలోని మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ, కోడేరు మండలం ఎత్తం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి, పెంట్లవెల్లి మండలం పెంట్లవెల్లి, బిజినపల్లి మండలం కారుకొండ గ్రామాల సర్పంచులు గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేసినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా తమకు అప్పగించిన అధికారాలను దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణకు రావడంతో ఆయా గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తెలిపారు. కోడేరు మండలం ఎత్తం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారు సమర్పించిన వివరణలను అధికారులు పరిశీలించిన అనంతరం, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించి ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు వెల్లడించారు. గ్రామపంచాయతీలకు ప్రభుత్వం కేటాయించే నిధులను నిబంధనలకు అనుగుణంగా వినియోగించాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబంధనల మేరకు నిర్వర్తించాలని, ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## నీట్‌లో సత్తాచాటి మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక చేయూత

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దేటి శేఖర్, అలివేల దంపతుల కుమార్తె గుద్దేటి సరిత నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యకు సీటు సాధించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య విద్యార్థినిని ఘనంగా సన్మానించి, పై చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా కానుగుల జోగయ్య మాట్లాడుతూ.. గుద్దేటి సరితను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి నిర్దిష్ట లక్ష్యంతో కష్టపడి చదివితే ఉన్నత విజయాలు



సాధించవచ్చన్నారు. విద్యార్థిని వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సరిత విద్యాభ్యాసానికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అనంతరం పై చదువుల కోసం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, వార్డు సభ్యుడు శేఖర్, మాజీ వార్డు సభ్యుడు నారాయణరెడ్డి, సీనియర్ జంగాచారి, ఈదులపల్లి జగన్, జోగు రవికుమార్, వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

**డీజే నిర్వాహకులు కల్వకుర్తి పోలీసులు కీలక సూచనలు..**

**ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**- కల్వకుర్తి ఎస్సై కురుమూర్తి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా డీజే నిర్వాహకులు పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై కురుమూర్తి సూచించారు సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. డీజే నిర్వాహకులు అనుమతించిన సమయం, నిర్ణయించిన పరిమితుల్లోనే సౌండ్ వినియోగించాలని సూచించారు. అధిక శబ్దంతో వృద్ధులు, చిన్నపిల్లలు, ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదన్నారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ సౌండ్ పెట్టకూడదని స్పష్టం చేశారు. అలాగే పోలీసుల అనుమతి లేకుండా అదనపు సౌండ్ బాక్సులు, ఇతర పరికరాలను ఏర్పాటు చేయరాదని తెలిపారు. డీజేలు, ఉత్సవాల కారణంగా ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన డీజే నిర్వాహకులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గణేష్ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

# యునాని వైద్యశాల ఉంది.. వైద్యుడే లేడు!

**క్రైమ్ మిర్రర్, గుండాల:** గుండాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన యునాని వైద్యశాల.. వైద్యుడు లేక వెలవెలబోతోంది. గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొనసాగుతున్న యునాని వైద్యశాలలో గతంలో డాక్టర్, ఫార్మసిస్ట్, అటెండర్ అందుబాటులో ఉండటంతో ప్రజలకు వైద్య సేవలు అందేవి. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులను వైద్యుడు పరీక్షించి అవసరమైన మందులు అందించేవారు. దీంతో యునాని వైద్యంపై నమ్మకం ఉన్న అనేక మంది ఈ వైద్యశాలను ఆశ్రయించేవారు.ఐ ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ గత ఏడాది కాలంగా మరో వైద్యశాలకు డిప్యూటేషన్‌పై పంపినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుంచి గుండాల యునాని వైద్యశాలకు వైద్యుడు లేకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**'డాక్టర్ లేకుంటే వైద్యశాల ఎందుకు?**

వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా యునాని వైద్యంపై ఆధారపడే పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

**"అధికారుల దృష్టికి వెళ్లినా పరిష్కారం ఏదీ?**

ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ వైద్యశాలలోనే వైద్యుడు లేకపోవడంపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక వైద్యుడిని డిప్యూటేషన్‌పై పంపిన తర్వాత ఆ స్థానంలో ప్రత్యామ్నాయంగా మరో వైద్యుడిని ఎందుకు నియమించలేదని ప్రశ్నిస్తున్నారు.

**"కలెక్టర్ స్పందించాలి"**

గుండాల యునాని వైద్యశాలలో వెంటనే వైద్యుడిని నియమించి పూర్తిస్థాయి వైద్య సేవలను పునరుద్ధరించాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్యశాలలను నిరుపయోగంగా మారకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా గణేష్ పూజ....



**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో గణేష్ పూజా కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ కమిషనర్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీ గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది శ్రీ గణేశుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, ప్రజలకు సుఖశాంతులు, సౌభ్రాతృత్వం, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. సీఎంసీ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతో పాటు సైబరాబాద్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ప్రార్థించారు. గణేష్ పూజా కార్యక్రమం సీఎంసీ అధికారులు, సిబ్బంది మధ్య ఐక్యత, సామరస్యం, సమిష్టి బాధ్యతాభావాన్ని చాటిచెప్పింది. కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో కొనసాగింది.





# దుర్గం చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన.....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** దుర్గం చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను కూకట్‌పల్లి డీసీపీ శ్రీమతి రీతి రాజ్, (సీఎంసీ) మాదాపూర్ డీసీ బాలకృష్ణతో పాటు అదనపు డీసీపీ ట్రాఫిక్, మాదాపూర్ ఏసీపీ సీ ఎచ్ శ్రీధర్ (లా అండ్ ఆర్డర్), ఏసీపీ ట్రాఫిక్, మాదాపూర్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ కె.వి. సుబ్బారావు లతో బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు దుర్గం చెరువు వద్ద ఏర్పాటు చేసిన క్రేన్ పాయింట్లు, బారికేడింగ్, కంట్రోల్ రూమ్, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, పార్కింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.

# గణేష్ మండపంలో కుటుంబ సమేతంగా మిరియాల ప్రీతమ్ ప్రత్యేక పూజలు....

**క్రైమ్ మిర్రర్ చందానగర్:** చందానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్‌లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ తన కుటుంబ సభ్యులతో కలిసి కాలనీవాసులతో ఈ కార్యక్రమంలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల రాఘవరావు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు సాధ్యమైనంత వరకు మట్టి వినాయక విగ్రహాలను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించని విధంగా పండుగలను నిర్వహించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీవాసులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ 2026 – రైతులకు శిక్షణ కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం గుండ్రంపల్లి రైతు వేదిక లో సహజ వ్యవసాయం చేస్తున్న రైతులకు కిట్స్ లేదా బ్యాగులు ఇవ్వడం జరిగింది.. ఈ బ్యాగులో ప్రతి రైతుకు సహజ వ్యవసాయం చేసే విధానాన్ని వివరించే బుక్లెట్, క్యాలెండర్, ఐడి కార్డ్, పెన్ను మరియు నోట్బుక్ అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం రైతులు రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు బాగా తగ్గించి సహజ పద్ధతులలో వ్యవసాయం చేసి నాణ్యమైన కలుషితం లేని ఆహార పదార్థాలను ప్రజలకు అందించడం అని తెలియజేయడం జరిగింది.. గుండ్రంపల్లి లోని పలు రైతులు ఈ పథకం కింద సహజ వ్యవసాయాన్ని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడడం జరిగింది.. ఈ మిషన్ కింద రైతులకు ప్రభుత్వం నుంచి పలు ప్రోత్సాహకాలు ఉంటాయని తెలియజేయడం జరిగింది.. రైతులు సహజ పద్ధతిలో పండించిన పంటలకు సర్టిఫికేషన్ కూడా ఏర్పాటు చేసి మంచి మార్కెటింగ్ లభ్యమయ్యేటట్లుగా చేస్తామని వ్యవసాయ అధికారి తెలియజేయడం జరిగింది.. చిట్యాల మండలంలోని మిగతా రైతులంతా కూడా ఈ



సహజ వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవడానికి తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చని తెలియజేయడం జరిగింది..ద ఈ కార్యక్రమం లో ఇంకా గుండ్రంపల్లి ఏ ఈ ఓ నవీన్ రెడ్డి , సహజ వ్యవసాయానికి రిసోర్స్ పర్సన్ గా పని చేస్తున్న మంగమ్మ మరియు గోపగాని కవిత, రవితేజ, కోటేశ్వరరావు బొడిగ సైదులు, గోపగాని లింగస్వామి, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, దోర్నాల లింగయ్య, మందుల అనిత, గోపగోని రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీటీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 15వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలోని వీటీ కాలనీలో వినాయక చతుర్థి సందర్భంగా వీటీ యూత్ ఆధ్వర్యంలో 15వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడల మహేంద్ర, గుంటోజు మణికంఠ, చిన్నతపల్లి నరేష్, అనంత ఉపేందర్, జడల సురేష్, పల్లెమోని శివరామ్, జనకిరామ్, అజయ్, ఈశ్వర్, వినయ్, సాయి, సంపత్, నవీన్, భరత్‌తో పాటు కాలనీవాసులు, యువకులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ బాధితుడికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం


**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(వెల్దండ):** విద్యుత్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన గ్రామ వర్కర్ పోలే శ్రీరాములు కుటుంబానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల




చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. కొన్ని రోజుల క్రితం విద్యుత్ షాక్‌కు గురైన పోలే శ్రీరాములు ప్రస్తుతం కల్వకుర్తిలోని మహిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం చెదురుపల్లి గ్రామ సర్పంచ్ ధన్‌సింగ్ నాయక్, మండల యువజన నాయకుడు పోలే అశోక్ ద్వారా తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, శ్రీరాములు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చెదురుపల్లి గ్రామ సర్పంచ్ ధన్‌సింగ్ నాయక్, మండల బీఆర్ఎస్ నాయకుడు పోలే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జె రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ నాయకులు జె.రవీందర్ ఇటీవల అకాల మరణం చెందటంతో వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం పరామర్శించారు. వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రవీందర్ తో ఉద్యమ సమయంలో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోవారు ఎంతో నిబద్ధతతో పని చేశారని తెలిపారు. వారు రాజకీయాల్లో అజాత శత్రువు అని, హుందాగా రాజకీయాల్లో కొనసాగారని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వారి కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు.






## సిమెంట్ బ్రిక్స్ కంపెనీ ప్రారంభించిన:పభుత్వ విప్ వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ 09వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేశ్ నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ బ్రిక్స్ కంపెనీని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి, యజమాని ఏర్పుల పరమేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, స్థానిక మున్సిపల్ చైర్మన్ పందిరి గీత--రమేష్, వైస్ చైర్మన్ గుండె బోయిన లక్ష్మి--సైదులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన పభుత్వ విప్ వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు, విఘ్నాలు తొలగించే వినాయకుడి ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని,రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుడిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు,కోనేటి ఎల్లయ్య,కుక్కల మోహన్,జగ్రిపోతుల సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కంభంపాటి సతీష్,కోసనం అశోక్,రేమిడల నరసింహ, రుద్రవరం లింగస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థులకు విద్యా పరికరాలు

**'షేర్ ద విజన్' ఆధ్వర్యంలో ఉచితంగా కిట్ల పంపిణీ**

**విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**రూ.30 లక్షలతో గురుకుల భవనానికి రూఫింగ్ పనులు**

**సోమనపల్లిలో రూ.200 కోట్లతో సమీకృత పాఠశాల**



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మంగళవారం రామకృష్ణాపూర్ 5వ వార్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఖమ్మంకు చెందిన 'షేర్ ద విజన్' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పి. నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, నోటు పుస్తకాలు, క్రీడా పరికరాలతో కూడిన కిట్లను మంత్రి, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి పంపిణీ చేశారు. విద్యార్థులకు అండగా నిలిచి విద్యా సామగ్రిని అందజేసిన సంస్థ ప్రతినిధులను మంత్రి అభినందించారు.

### మౌలిక వసతులకు ప్రాధాన్యం

గురుకుల పాఠశాల భవనానికి రూఫింగ్ పనుల కోసం డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. గురుకులాల్లో మెస్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు ప్రతి విద్యార్థికి రెండు జతల ఏకరూప దుస్తులు, సౌందర్య సాధనాల ఛార్జీలు, క్రీడా కిట్లు అందిస్తున్నామని వివరించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. అల్పాహార పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోమనపల్లిలో రూ.200 కోట్లతో ఏర్పాటు చేయనున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్' అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలకు వేదికగా నిలుస్తుందని మంత్రి తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన చేరికలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందన్నారు. వంద మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి, నిర్దేశిత మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. సొంత భవనాలు లేని పాఠశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల అభ్యసనా ఫలితాలు మెరుగుపడుతున్నాయని, విద్యాశాఖ అధికారులు ఇదే నిబద్ధతతో పనిచేయాలని కోరారు.

### 13 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు

'షేర్ ద విజన్' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పి. నారాయణ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా సమాజంలో అవసరమున్న వారికి, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు, చదువుకు తోడ్పడాలనే ఉద్దేశంతోనే విద్యా సామగ్రిని అందజేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల విద్యకు తోడ్పడేలా సహాయం అందించిన 'షేర్ ద విజన్' సంస్థ ప్రతినిధి పి. నారాయణ, వారి బృందానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల వేణు,మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకుడు గాండ్ల సమ్మయ్య ,మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, 'షేర్ ద విజన్' సంస్థ ప్రతినిధులు,

# తెలంగాణ సాయుధ రైతన్న పోరాట వారోత్సవాలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** పలివెల గ్రామంలో తెలంగాణ సాయుధ రైతన్న పోరాట వారోత్సవాలు సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం పాల్గొని మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం ఆనాడు దొరలకు భూస్వాములకు పటేల్ పట్వారి వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని పోరాడి అమరులైన కొండవీటి గురునాథరెడ్డి బుచ్చిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ల సేవలను గుర్తుకు తెచ్చారు. ఆనాడు సాయుధ పోరాటం జరుగుతున్న సందర్భంలో పలివెల గ్రామానికి చెందిన కొండవీటి గురునాథరెడ్డి బచ్చిరెడ్డి జగన్మోహన్ రెడ్డి గోస్కొండ పెద్దులు మరికొంతమంది నాయకులు జమీందారులకు జాగిర్దారులకు వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థను కూడ తెలియడంలో ప్రముఖ పాత్ర పోషించి పేద ప్రజల పక్షాన అండగా నిలిచారన్నారు. నాటినుండి నేటి వరకు పలివెల కమ్యూనిస్టు పార్టీలకు బలమైన కేంద్రం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు ,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,జిల్లా కౌన్సిల్ సభ్య బి లాలు,సురిగి చలపతి,మహిళా సమైక్య నాయకురాలు మాధగోని సత్యమ్మ,శాఖా కార్యదర్శి ఆనగంటి నరసింహ,యువజన నాయకుడు గోల్కొండ మల్లేశ,మాజీ ఎంపీపీ సాయిలు ,చల్మెడ సర్పంచ్ బండమీది యాదయ్య,మాధగోని మల్లయ్య, జానమ్మ ,మోహన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో 30 గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మొదటిరోజు గణపతి ఆగమనం కార్యక్రమాన్ని డప్పు వాయిద్యాల నడుమ వాటి మహిళలు యువజన సంఘం సభ్యులు ఊరేగింపుగా మండపం వద్దకు విగ్రహాన్ని తీసుకువచ్చారు. అనంతరం ఉత్సవాలకు సహకరించిన దాతలను, కాలనీవాసులను మండపం వద్దకు వాయిద్యాలతో సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం వేద మంత్రోచ్చారణల నడుమ ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు చింతపల్లి ప్రవీణ్, పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంఘం ఆధ్వర్యంలో పదవ వార్డు లోని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవాలకు సహకరిస్తున్న పదో వార్డు ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సిలివేరు పరమేశ, ఆవుల మహేష్, ఐలాపురం నరేష్, సిలివేరు వెంకన్న, మది మధు, గూడా అఖిల్, బొడ్డుపలి శ్రీను బొడ్డుపలి ఉపేందర్, సిలివేరు రిశ్వంత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత ఎలిమినేటి మణికంఠ మరియు కార్యనిర్వహుకులు మిడిదొడ్డి సాయి, బొడ్డుపల్లి వరప్రసాద్, గూడా సాయి కిరణ్, శ్రీశాంత్, పండు, రామ్, శ్రీకాంత్, ఉస్మాన్, శివ పాల్గొన్నారు

## వీబీజీ రామ్‌జీ పైలట్ ప్రాజెక్టు తొలి గ్రామసభ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ వద్ద వీబీజీ రామ్‌జీ పైలట్ ప్రాజెక్టు కింద మొదటి గ్రామసభ సర్పంచ్ కాటం వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జిల్లా పాండు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 17 రకాల పనులు చేసుకునే అవకాశం ఉందని, గ్రామంలో అవసరమైన పనులపై తీర్మానాల కోసం ఈ గ్రామసభ ఏర్పాటు చేశాము. గ్రామంలో ప్లాంటేషన్, ఇంకుడు గుంతలు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, డ్రైనేజీలు, పాఠశాల ప్రహరీ గోడలు, కొత్త భవనాలు, వంటగదులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రజల నుంచి దరఖాస్తుల సేకరణ మూడు రోజుల పాటు ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,వేలిమినేడు సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి,చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్,పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి,పెదకాపర్తి ఉప సర్పంచ్ ఓర్సు సైదులు పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

